# పరిచయం

మనం కలిసి చదువుతుండగా, నజరేయుడగు యేసు దేవుని కుమారుడును, కుమారుడైన దేవుడుగానూ ఉన్నట్టు మనం చూడబోతాం. ఇది ఎప్పుడో చేయబడ్డ తీర్మానంగా కన్పించవచ్చుగాని, కోట్లకొలది మంది జనులు క్రీస్తు దేవుడన్న క్రైస్తవ విశ్వాసాన్ని అంగీకరించలేదంటే ఆశ్చర్యంగా ఉంటుంది. మతాన్ని గురించిన లెక్కలను ఈ క్రింది విధంగా గమనించు:[1]

| | | |
|---|---|---|
| క్రీస్తును నమ్మే మతాలు | 33.5% | 187 కోట్లు |
| క్రీస్తును నమ్మని మతాలు | 45.7% | 255 కోట్లు |
| నాస్తికత్వం, మతం లేనివారు | 20.8% | 116 కోట్లు |
| మొత్తం జనాభా | | 558 కోట్లు |

ఈ లెక్కలు యేసు దేవత్వాన్ని తేటగా ప్రకాశింపబడే స్థానానికి తెస్తున్నాయి. యుక్తమైన కొన్ని ప్రశ్నలను అవి రేకెత్తిస్తున్నాయి: యేసు గాథను కోట్లకొలది మంది జనులు ఎందుకు ఎరుగలేకపోయారు? ఆయన్ను గూర్చి వారు ఎందుకు వినలేదు? ఈ ప్రశ్నలలో ప్రతి ఒక్క దానికి జవాబు, గ్లోబల్ ఇవాంజిలిజమ్, మిషినెరీ పని సరిగా జరగలేదనేదే.

ఈ పఠనంలో మనలను సవాలు చేసే రెండు ప్రశ్నలను సాధిద్దాం: (1) యేసును గూర్చి వినిన అనేకులు ఎందుకు ఆయనయందు నమ్మిక యుంచలేదు? (2) దేవుని కుమారుడని ఆయనను అంగీకరించిన అనేకులు ఆయనను ఎందుకు కుమారుడైన దేవుడుగా అంగీకరించలేదు?

ఈ ప్రశ్నలకు జవాబులు వ్యక్తినుండి వ్యక్తికి మారుతూ ఉంటాయి. కొన్ని పైపైననే ఉంటాయి, కాని మరికొన్నైతే దానిని గూర్చిన కలవరంతో వేదన చెందుతాయి. యేసును గూర్చిన ఈ కలవరం తప్పుడు బోధనుండిగాని లేక అసమయపు బోధనా విధానంనుండి గాని కలుగవచ్చు. జిమ్ జోన్స్[2] వంటి మతాచార పద్ధతులవలన అనేక సంవత్సరాల క్రిందట ఏర్పడిన విపత్తుల మూలంగా, అనేక జనుల మధ్య క్రీస్తును గూర్చిన సత్యం విషయంలో సహజంగానే సందేహవాదం బయలుదేరింది. లేకున్నట్టయితే, యేసు ఎవరు, ఆయన బోధలలో ఉన్న సందేశమేది అనే వాటిని స్పష్టంగాను, కారణ సహితంగాను ఉపదేశింపబడుటలో అది అంగీకారమయ్యిందే.

అనేకులు యేసును అంగీకరించక పోవడానికి మరొక కారణం ఆయన ఏకైకత్వాన్ని

వివరించడంలో ఉన్న కష్టం కావచ్చు. యేసునందు మనకు విశ్వాసముండవచ్చు. ఆయనను గూర్చి మరొకరికి నచ్చజెప్పేందుకు నిర్మలంగా ప్రయత్నించి ఉండవచ్చు. ఏదియెలాగున్నా, యేసును గూర్చిన మన భావన స్పష్టముగా తెలియని లేక లోతులేనిదై యుండవచ్చు. ఆయనను గూర్చిన కష్టమైన ప్రశ్నల విషయంలో మనకు కొంత కష్టం కలిగి ఉండవచ్చు. యేసునందలి మన విశ్వాసం, ప్రత్యేకించి "సెకండ్ హేండ్" దైనప్పుడు, సందేహ వాదుల ప్రశ్నలకు జవాబులు యివ్వడానికి తగినంత గాఢమైనది కాకపోవచ్చు. అంటే, విశ్వాసానికి మూలాధారాలు లేక విశ్వాసము యొక్క పరిపక్వత లేనందున, జీవితంలో యేసును గూర్చిన ప్రశ్నలకు జవాబులు వెదకేవానికి బదులు చెప్పలేని పరిస్థితిలో జవాబుల కొరత ఉండవచ్చు.

దీన్ని యోచించు: వచ్చేవారం నీతోపాటు ఆరాధనా కార్యక్రమానికి హాజరు కమ్మని నీ స్నేహితుని అడగడానికి ధైర్యాన్ని తెచ్చుకున్నావు. "ఇటీవలన, దేవునివైపు మరలి ఆయనను ఆరాధించాలని నేను ఎంతగానో ఆలోచించాను. ఏదియెలాగున్నా, క్రైస్తవులైన మీకు ముగ్గురు దేవుళ్లున్నారు. మతపరంగా నేను ఏమైనా అయ్యుంటే, నేను మానథిస్ట్. నేను ఒక దేవుణ్ణే నమ్ముతాను. ముగ్గురు దేవుళ్లనే మీ విశ్వాసాన్ని నేను అంగీకరింపను" అని నీ స్నేహితుడు అన్నాడే అనుకో. దానికి నీ రియాక్షన్ ఏమి? నీవు ఎలా జవాబిస్తావ్? నీవు చెప్పేదాన్ని నీవు ఎలా రుజువు చేస్తావు?

ఇది నీకు సమస్యగా తోస్తే, నీవు వంటరివి కావు. వాస్తవానికి, రెండు మూడు శతాబ్దాల్లో ఉన్న సంఘం, యూదులకును, విగ్రహములను ఆరాధించే అన్యులకును – ఏకేశ్వర వాదంతో నిలిచిన క్రైస్తవ్యం తండ్రియైన దేవుడు, మరియు కుమారుడైన దేవుడు అనే భావనను వివరించడానికి ప్రయాసపడింది.

దేవుని గూర్చిన భావన కడకు మన మతాన్ని తీర్మానం చేస్తుంది గనుక, కుమారుడైన దేవుడు అనే ఈ అంశాన్ని పరిశీలించడానికి మేము నిన్ను నిజంగా ఆహ్వానిస్తున్నాం. దేవుని గూర్చి ఏకేశ్వర వాదంలో తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు చేర్చబడి యున్నట్టు జనులను ఒప్పించవలసిన అవసరం కలిగి ఉన్నట్టు ఆది సంఘం గుర్తించింది. వారు అలా చేయకుండినట్లయితే, క్రైస్తవ్యం దాని సత్యాన్ని, శక్తిని, ఏకైకత్వాన్ని, ప్రస్తుతాన్వయాన్ని కోల్పోతుంది.

---

సూచనలు

[1]*The World Almanac and Book of Facts*, 1995 ed., s.v. "Religious Information."
[2]Jim Jones led a group of people to commit suicide in the name of his cult or brand of religion.